క్లుప్తంగా

ఎమ్మెల్యే నివాళి


నివాళులు అర్పిస్తున్న ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి

నారాయణఖేడ్: రాయిపల్లి మాజీ సర్పంచ్, బీఆర్‌ఎస్ సీనియర్ నాయకులు తాజోద్దీన్ (60) శనివారం రాత్రి ఆయన నివాసంలో హఠాన్మరణం చెందారు. విషయం తెలుసుకుని ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి ఆదివారం నివాళులు అర్పించారు.

ఎమ్మెల్యే క్రాంతికిరణ్ పరామర్శ

వట్‌పల్లి(అందోల్): మేడికుంద గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకుడు తమ్మన్నగారి శంకరప్ప పక్షవాతానికి గురై హాస్పిటల్లో ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకొని ఎమ్మెల్యే క్రాంతికిరణ్ ఆయనను పరామర్శించారు.

దామోదర పరామర్శ

వట్‌పల్లి(అందోల్): బిజిలీపూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకుడు గడ్డం దుర్గయ్య కుమారుడు శివకుమార్ మృతి చెందిన విషయం తెలుసుకున్న మాజీ ఉప ముఖ్యమంత్రి దామోదర రాజనర్సింహ ఆదివారం మృతుని కుటుంబాన్ని పరామర్శించారు. వారి కుటుంబానికి ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు. మాధవి, ఎర్రోళ్ల రమేశ్, నర్సింలు, శ్రీనివాస్, భాగేష్ ఆయన వెంట ఉన్నారు.

జాతీయస్థాయి ఆర్చరీ పోటీలకు ఎంపిక

రామచంద్రాపురం(పటాన్‌చెరు): తెల్లాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని కొల్లూరు ఢిల్లీ పబ్లిక్ స్కూల్ ఆవరణలో ఆదివారం 42వ సీనియర్ ఆర్చరీ ఛాంపియన్‌షిప్ పోటీలను నిర్వహించారు. మార్చిలో గుజరాత్‌లో జరగనున్న జాతీయస్థాయి ఆర్చరీ ఛాంపియన్ షిప్‌కు తెలంగాణ నుంచి 24 మంది క్రీడాకారులు ఎంపికయ్యారు. ఈ పోటీలను ఢిల్లీ పబ్లిక్ స్కూల్ ప్రిన్సిపల్ సి.జి. వసంత ప్రారంభించారు.

నలుగురికి కోవిడ్ టెస్టులు

పటాన్‌చెరు టౌన్: పట్టణంలోని ప్రభుత్వ ఆస్పత్రిలో కరోనా నిర్ధారణ పరీక్షలు కొనసాగుతున్నాయి. ఆదివారం నలుగురికి కోవిడ్ ర్యాపిడ్ టెస్టులు నిర్వహించగా అందులో అందరికి నెగెటివ్ వచ్చినట్లు వైద్య సిబ్బంది టెస్టుల నిర్వాహకులు మనోహర్ తెలిపారు.అదేవిధంగా ఆర్టీపీసీఆర్ టెస్టులు నిర్వహించలేదన్నారు.

హుగ్గెల్లిలో నగర సంకీర్తన


నగర సంకీర్తనలో పాల్గొన్న భక్తులు

జహీరాబాద్ టౌన్: కొన్ని నెలలుగా జహీరాబాద్ పట్టణంలో నిర్వహిస్తున్న నగర సంకీర్తన ఆదివారం మండలంలోని హుగ్గెల్లి గ్రామంలో చేపట్టారు. గ్రామంలోని హనుమాన్ మందిరం వద్ద తెల్లవారు జామున భక్తులు చేరుకుని అక్కడి నుంచి గ్రామంలోని వార్డుల్లో పాదయాత్ర నిర్వహించారు. భజనలు చేస్తూ కీర్తనలు ఆలపిస్తూ భగవంతుడి నామస్మరణ చేశారు.

బీఆర్‌ఎస్‌లో చేరిక


బీఆర్‌ఎస్‌లో చేరిన ప్రవీణ్‌గౌడ్

మునిపల్లి(అందోల్): కాంగ్రెస్ నుంచి సోషల్ మీడియా వారియర్ కొనింటి ప్రవీణ్‌గౌడ్ అందోల్ ఎమ్మెల్యే చంటి క్రాంతికిరణ్ ఆధ్వర్యంలో ఆరోగ్య శాఖ మంత్రి హరీశ్‌రావు కండువ కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో జాగృతి నాయకులు బిక్షపతి, మునిపల్లి మండల బీఆర్‌ఎస్ నాయకులు పాల్గొన్నారు.

ఆధ్యాత్మిక కార్యక్రమాలతో ప్రశాంతత లభిస్తుంది

బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకులు నీలం మధు


నీలంమధును సన్మానించిన నిర్వాహకులు

పటాన్‌చెరు టౌన్: ఆధ్యాత్మిక కార్యక్రమాలతో ప్రశాంతత లభిస్తుందని బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకులు నీలం మధు ముదిరాజ్ అన్నారు. ఆదివారం భానూర్‌లోని శివాలయంలో జరిగిన శివపార్వతుల కల్యాణానికి ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం నిర్వాహకులు నీలం మధును ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కుమ్మరి శివ, సాగర్, సతీష్, మల్లేశం, మహేష్, వెంకటేశం, రాకేష్ గౌడ్, శ్రీనివాస్, నర్సింహా రెడ్డి, శ్రీకాంత్, ఎన్ఎంఆర్ యువసేన సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఇష్టానుసారంగా మట్టి తవ్వకాలు

- ప్రభుత్వ, శిఖం భూముల్లో దందా
- పట్టించుకోని రెవెన్యూ అధికారులు
- మట్టిని విక్రయిస్తూ సొమ్ము చేసుకుంటున్న అక్రమార్కులు


అందూర్ గ్రామంలో తవ్వకాలతో ఏర్పడిన గుంతలు

జిన్నారం(పటాన్‌చెరు): గ్రామాల్లో కొంతమంది అక్రమార్కులు నిబంధనలకు విరుద్ధంగా ఇష్టానుసారంగా ప్రభుత్వ, శిఖం భూముల నుంచి యథేచ్ఛగా మట్టి త్వకాలు చేపడుతున్నారు. ఈ మట్టిని ఇటుక బట్టీలకు తరలిస్తున్నారు. ఈ తతంగం రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులకు తెలిసినా పట్టించుకోకపోవడం గమనార్హం. అందూర్, సోలక్‌పల్లి, జిన్నారం, ఖాజీపల్లి, గడ్డపోతారంతో పాటు బొల్లారం మున్సిపల్ పరిధిలో గతేడాదికాలంగా మట్టి తవ్వకాలు జోరుగా సాగుతుంది. గ్రామ శివారుల్లోని ప్రభుత్వ, శిఖం భూములను టార్గెట్ చేస్తున్నారు. ఈ విషయంపై స్థానికులు రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులకు ఫిర్యాదు చేసినా ఎవరూ పట్టించుకోవడం లేదు. మట్టి తవ్వకాలవల్ల ఏర్పడిన గుంతలు ప్రమాద కరంగా తయారవుతున్నాయి. వర్షాకాలంలో ఈ గుంతల్లో నీరు నిండి వ్యక్తులు, చిన్నారులు మృత్యువాత పడుతున్న సంఘటనలూ ఉన్నాయి. ప్రభుత్వ, శిఖం భూముల్లో ఎలాంటి తవ్వకాలు నిర్వహించొద్దనే నిబంధనలు ఉన్నా అక్రమార్కులు మాత్రం వాటిని పట్టించుకోవడం లేదు. ఇప్పటికైనా రెవెన్యూ, శిఖం భూముల్లో తవ్వకాలు చేపడుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు అధికారులను కోరుతున్నారు.

ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదు

అందూర్ గ్రామంలోని ఓ కుంటతో పాటు ప్రభుత్వ స్థలంలో అక్రమ తవ్వకాలు జరుగుతున్నాయి. ఈ విషయాన్ని రెవెన్యూ అధికారులకు చెప్పినా పట్టించుకోవటం లేదు. తవ్వకాలు జరిపిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి.

– వీరస్వామి, అందూర్

మా దృష్టికి రాలేదు

మట్టి తవ్వకాలు జరుపుతున్న విషయం ఇప్పటి వరకు తమ దృష్టికి రాలేదు. అక్రమంగా ప్రభుత్వ స్థలాల్లో మట్టి తవ్వకాలు జరిపితే కఠిన చర్యలు తీసుకుంటాం. ఈ విషయమై తక్షణమే దర్యాప్తు చేస్తాం.

– దశరథ్‌సింగ్ రాథోడ్, తహసీల్దార్, జిన్నారం

అట్టహాసంగా బీరప్ప కల్యాణం


బోనాల ఊరేగింపు నిర్వహిస్తున్న మహిళలు

నారాయణఖేడ్: బీరప్ప జాతర రుద్రారంలో ఆదివారం అట్టహాసంగా నిర్వహించారు. స్వామివారి కల్యాణం అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొన్న గొర్రెలు, మేకల పెంపకందారుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బాపుమల్‌శెట్టి మాట్లాడుతూ కర్ణాటక తరహాలో కురుమలను ఎస్టీ జాబితాలో చేర్చాలన్నారు. రెండో విడత గొర్రెల పంపిణీకి సంబంధించి గొర్రెకాపరుల ఖాతాల్లో నిధులను వెంటనే జమచేయాలని తెలిపారు. సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు గోవింద్ యాదవ్, సర్పంచ్ సువర్ణ ప్రభాకర్, కాంగ్రెస్, బీజేపీ, వైఎస్సార్‌సీపీ నాయకులు సుధాకర్‌రెడ్డి, సాయిరాం, మల్లారెడ్డి, విఠల్‌రెడ్డి, కురుమ సంఘం బాధ్యులు దశరథ్, గట్టు మారుతి, భూంగొండ, పాల్గొన్నారు.

తెలంగాణలో వైఎస్‌ఆర్ పాలన వస్తుంది

వైఎస్సార్ టీపీ యువత జిల్లా అధ్యక్షుడు సాయినాథ్‌రెడ్డి



సాయినాథ్‌రెడ్డిని సన్మానిస్తున్న నాయకులు

జహీరాబాద్ టౌన్: వైఎస్‌ఆర్ టీపీ అధ్యక్షురాలు షర్మిలమ్మ సారధ్యంలో రాష్ట్రంలో వైఎస్‌ఆర్ పాలన వస్తుందని ఆ పార్టీ యువత జిల్లా అధ్యక్షుడు సాయినాథ్‌రెడ్డి అన్నారు. ఆదివారం ఆయన జహీరాబాద్ పట్టణానికి వచ్చిన సందర్భంగా నిర్వహించిన కార్యకర్తల సమావేశంలో మాట్లాడారు. ప్రజలు వైఎస్‌ఆర్ పాలనను కోరుకుంటున్నారన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి రమేష్, జహీరాబాద్ అధ్యక్షుడు దత్తారెడ్డి, నాయకులు భాగ్యరాం, అభిషేక్, నిశాంత్‌రెడ్డి, సల్మాన్‌లు పాల్గొన్నారు.

శివాజీని ఆదర్శంగా తీసుకోవాలి

డాక్టర్ సిద్దేశ్వర్ గిరి మహారాజ్

కొండాపూర్(సంగారెడ్డి): యువత ఛత్రపతి శివాజీని ఆదర్శంగా తీసుకొని హిందూ సామ్రాజ్య స్థాపనకై పాటుపడాలని డాక్టర్ సిద్దేశ్వర్ గిరి మహరాజ్ పిలుపునిచ్చారు. గంగారంలో ఆదివారం శివాజీ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన శివాజీ విగ్రహాన్ని ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా గ్రామంలో పెద్ద ఎత్తున భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ శివాజీ తన పాలనలో అన్ని కులాలను సమానంగా చూసేవారన్నారు. దేశం కోసం, ధర్మం కోసం ప్రతి ఒక్కరూ సైనికుల్లా పోరాడాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నర్సింలు, ఎంపీపీ మనోజ్‌రెడ్డి, డీసీసీబీ వైస్ చైర్మన్ మాణిక్యం, జిల్లా ముదిరాజ్ మహాసభ అధ్యక్షుడు పులిమామిడి రాజు, సతీష్, ఎంపీటీసీ కాంతయ్య, నాయకులు నర్సింహారెడ్డి, పొన్న శంకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

దత్త ఆశ్రమంలో రుద్రాభిషేకం


హోమం చేస్తున్న మాజీ ఎంపీపీ రాంరెడ్డి కుటుంబ సభ్యులు

మునిపల్లి(అందోల్): బర్దిపూర్ దత్త ఆశ్రమంలో మునిపల్లి మండలం మాజీ ఎంపీపీ తాటిపల్లి రాంరెడ్డి రుద్రాభిషేకం, హోమం ఆదివారం నిర్వహించారు. దత్త సప్త శత జయంతోత్సవాలలో భాగంగా రుద్రాభిషేకం, హోమం చేశారన్నారు. హోమం చేయడం వల్ల దైవానుగ్రహంతో కుటుంబ సభ్యులు ఆరోగ్యంగా, ఆర్థికంగా బాగుంటారని మాజీ ఎంపీపీ రాంరెడ్డి తెలిపారు.

వలస కార్మికులకు రక్షణ కల్పించాలి

సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు రాజయ్య


సమావేశంలో మాట్లాడుతున్న రాజయ్య

జిన్నారం(పటాన్‌చెరు): వసల కార్మికులకు రక్షణ కల్పించాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు రాజయ్య డిమాండ్ చేశారు. బొంతపల్లిలో వలస కార్మికులు, కాంట్రాక్టు కార్మికుల సదస్సును ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కార్మిక చట్టాలను రద్దు చేసేలా చర్యలు తీసుకోవడం బాధా కరమన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా పరిశ్రమల్లో విధులు నిర్వహిస్తున్న కార్మికులు, యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

పార్టీ బలోపేతానికి చర్యలు

మండల కాంగ్రెస్ అధ్యక్షుడు వడ్డె కృష్ణ


గ్రామ అధ్యక్షుడిని సన్మానిస్తున్న వడ్డె కృష్ణ

జిన్నారం(పటాన్‌చెరు): గ్రామాల్లో కాంగ్రెస్‌ను బలోపేతం చేసేందుకు తగిన చర్యలు చేపడుతునట్టు మండల కాంగ్రెస్ అధ్యక్షుడు వడ్డె కృష్ణ తెలిపారు. దాదిగూడెంలో పార్టీ కార్యకర్తల సమావేశాన్ని ఆదివారం నిర్వహించారు. గ్రామ అధ్యక్షుడిగా నర్సింగ్‌రావుతో పాటు కమిటీ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో కాంగ్రెస్‌ను బలోపేతం చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ రమేశ్, సర్పంచ్ శ్రీకాంత్‌రెడ్డి, బిక్షపతి, ప్రసాద్, శ్రీనివాస్, సుధాకర్, అంజనేయులు, వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

ఎస్‌ఎఫ్‌ఐ నాయకుల సంబరాలు



జోగిపేటలో సంబరాలు చేస్తున్న దృశ్యం

జోగిపేట(అందోల్): హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థి సంఘం ఎన్నికల్లో ఎస్‌ఎఫ్‌ఐ కూటమి ఘనవిజయం సాధించటంతో ఆదివారం హనుమాన్ టెంపుల్ రోడ్డులో ఎస్‌ఎఫ్‌ఐ మండల కమిటీ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఉపాధ్యక్షుడు ఎర్రోళ్ల మహేశ్ మాట్లాడుతూ మతోన్మాద ఏబీవీపీ గుండాలు అరాచకం సృష్టించినా, దాడులు దౌర్జన్యాలు, చేసినా విద్యార్థులు చైతన్యవంతులై ఎస్‌ఎఫ్‌ఐ కూటమికి పట్టం కట్టారన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు శైలుష్, ఎస్‌ఎఫ్‌ఐ నాయకులు యాకుబ్, ప్రేమ్, మహేశ్, రాహుల్ రెడ్డి, నవిన్ తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ కార్నర్ మీటింగ్


మాట్లాడుతున్న జగన్నాథ్

జహీరాబాద్: పట్టణంలో ఆదివారం రాత్రి బీజేపీ కార్నర్ మీటింగ్ నిర్వహించారు. గడి మహెలాలోని మూడు బూత్‌లలో శక్తికేంద్ర స్థాయి కార్నర్ మీటింగ్‌లో బీజేపీ జిల్లా కార్యదర్శి ఎస్.జగన్నాథ్, అసెంబ్లీ కన్వీనర్ కె.జనార్ధన్‌రెడ్డిలు మాట్లాడారు. బూత్‌స్థాయి నుంచి పార్టీని పటిష్టం చేసేందుకు కార్యకర్తలు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు సుధీర్ భండారి, రఘు, అవినాష్, సురేష్‌పూరి, జగదీష్ పాల్గొన్నారు.

ఎంపీపీ శైలజకు సన్మానం


సన్మానిస్తున్న సర్పంచ్ స్వప్న శశికుమార్

మునిపల్లి(అందోల్): బీరప్ప కల్యాణానికి హాజరైన ఎంపీపీ శైలజా శివశంకర్‌కు బుస్సారెడ్డిపల్లి గ్రామ సర్పంచ్ స్వప్న శశికుమార్ సన్మానించారు. ఆదివారం బుస్సారెడ్డిపల్లి గ్రామంలో బీరప్ప కల్యాణం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన తాజా మాజీ ప్రజా ప్రతినిధులందరికీ సర్పంచ్ స్వప్న శశికుమార్ సన్మానించారు.

సంక్షిప్త వార్తలు

ఎమ్మెల్యేకు సన్మానం

మునిపల్లి(అందోల్): బుస్సారెడ్డిపల్లిలో జరుగుతున్న బీరప్ప జాతర సందర్భంగా అందోల్ ఎమ్మెల్యే చంటి క్రాంతికిరణ్‌ను సర్పంచ్ స్వప్న శశికుమార్ ఆదివారం శాలువ కప్పి సన్మానించారు.

శ్మశాన స్థల కబ్జాపై కేవీపీఎస్ ఆందోళన

మనూరు(నారాయణఖేడ్): దళితుల శ్మశాన స్థల కబ్జాపై కేవీపీఎస్ ఆదివారం ఆందోళన వ్యక్తం చేశారు. పునల్ పాడ్‌లో కొందరు వ్యక్తులు దళిత సమాదుల స్థలం తమదంటూ దౌర్జన్యానికి పాల్పడుతున్నారని కేవీపీఎస్ జిల్లా కమిటీ సభ్యుడు గణపతి అన్నారు. గ్రామంలో దళితులు ఎవరైనా చనిపోతే పూడ్చనీయకుండా వారిని భయభ్రాంతులకు గురిచేస్తున్నారని వారు పేర్కొన్నారు.

భవన నిర్మాణ ప్రారంభోత్సవానికి తరలిన గొల్ల కుర్మలు

మునిపల్లి(అందోల్): భవన నిర్మాణ ప్రారంభోత్సవానికి గొల్ల కుర్మ నాయకులు తరలివెళ్లారు. ఆయా గ్రామాల నుంచి కురుమ సంఘం నాయకులు వెళ్లారు. ఎన్నో ఏళ్లుగా జిల్లా కురుమ సంఘం భవనం ఏర్పాటు చేయాలని కోరడంతో మంత్రి హరీష్ రావు భవన నిర్మాణానికి ఆదివారం భూమి పూజా నిర్వహించారు.

బీబీ పాటిల్‌కు కృతజ్ఞతలు

కోహీర్(జహీరాబాద్): చర్చి నిర్మాణానికి రూ.8 లక్షలు నగదు అందచేసినందుకు కోహీర్ మెథడిస్ట్ చర్చి పాస్టర్‌తో పాటు సంఘం పెద్దలు, పార్లమెంట్ సభ్యులు బీబీ పాటిల్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

ప్రతి ఒక్కరూ దైవభక్తిని పెంపొందించుకోవాలి

పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి


ఎమ్మెల్యేను సన్మానిస్తున్న అఖండ కీర్తన నిర్వాహకులు

పటాన్‌చెరు: మానసిక ప్రశాంతత కోసం ప్రతి ఒక్కరూ దైవభక్తిని పెంపొందించుకోవాలని ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి, బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకులు గూడెం మధుసూదన్ రెడ్డి అన్నారు. పట్టణంలోని మహంకాళి అమ్మవారి దేవాలయంలో ఏర్పాటు చేసిన 24 గంటల అఖండ హరి కీర్తన కార్యక్రమానికి వారు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ విజయ్ కుమార్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ ప్రమోద్ గౌడ్, సంఘం ప్రతినిధులు సందీప్ షా, తదితరులు పాల్గొన్నారు.

ఓటు హక్కుపై అవగాహన

యువసేన జిల్లా అధ్యక్షుడు మెట్టు శ్రీధర్


మాట్లాడుతున్న శ్రీధర్

పటాన్‌చెరు టౌన్: ఓటు హక్కుపై ప్రజలకు అవగాహన కల్పిస్తామని నవభారత్ నిర్మాణ్ యువసేన జిల్లా అధ్యక్షుడు మెట్టు శ్రీధర్ అన్నారు. ఆదివారం మండల పరిధిలోని బచ్చుగూడెం చౌరస్తాలో శివాజీ సేన అధ్యక్షుడు నవీన్ ముదిరాజ్‌లు సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...నియోజకవర్గ ప్రజలందరికీ ఓటు హక్కు ప్రాధాన్యతపై అవగాహన కల్పిస్తామని చెప్పారు.ఈ కార్యక్రమంలో అమ్మ సేవా ఫౌండేషన్ శ్రీకాంత్, అంజి, వంశీ, పరంధామ్, లక్ష్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రీతి కుటుంబానికి న్యాయం చేయాలి


మాట్లాడుతున్న రమేశ్ చౌహాన్

జహీరాబాద్ టౌన్: ధారావత్ ప్రీతి కుటుంబానికి న్యాయం చేయాలని తెలంగాణ బంజార ఎంప్లాయిస్ సేవా సంఘం(టీబీస్) నాయకులు డిమాండ్ చేశారు. పట్టణంలోని బంజార భవన్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో టీబీస్ రాష్ట్ర అధ్యక్షుడు పీపీ రాథోడ్, ప్రధాన కార్యదర్శి తులసీరాం రాథోడ్‌లు మాట్లాడారు. సైఫ్‌ను కఠినంగా శిక్షించాలని, ఆమె కుటుంబ సభ్యులకు న్యాయం చేయాలని కోరారు. ఈ సమావేశంలో టీబీస్ నాయకులు మంజునాయక్, అర్జున్ చవాన్, దేవీసింగ్ రాథోడ్, తుకరాం చవాన్, దేవీసింగ్ చవాన్, పోమ్యా నాయక్, ఎల్‌బీ నాయక్, రమ్యానాయక్, రంజిత్ నాయక్, నర్సింగ్, శ్రీనివాస్‌రాథోడ్ తదితరులు పాల్గొన్నారు.

నారాయణఖేడ్: ధరావత్ ప్రీతి కుటుంబీకులను అన్నివిధాలా ఆదుకోవాలని బంజారా సేవాలాల్ సంఘం రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు రమేష్ చౌహాన్ కోరారు. నారాయణఖేడ్‌లో ఆదివారం విలేకరులతో మాట్లాడారు. ఆత్మహత్యా యత్నానికి కారకుడైన సైఫ్‌ను కఠినంగా శిక్షించాలని అన్నారు. రాజునాయక్, మోహన్‌నాయక్, మోహన్, లక్ష్మణ్ పాల్గొన్నారు.

ఈదుల నాగులపల్లిలో మల్లికార్జున స్వామి జాతర


ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డిని సన్మానించిన ఆలయ కమిటీ సభ్యులు

రామచంద్రాపురం(పటాన్‌చెరు): తెల్లాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని ఈదుల నాగులపల్లిలో ఆదివారం నిర్వహించిన శ్రీమల్లికార్జున స్వామి జాతరకు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో ఆలయాలు, ప్రార్థనమందిరాల అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు ఆయనను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ రాములు గౌడ్, కౌన్సిలర్ శంషాబాద్ రాజు, మాజీ సర్పంచ్ సోమిరెడ్డి, కార్పొరేటర్ పుష్ప నగేశ్, తెల్లాపూర్ మున్సిపల్ బీఆర్‌ఎస్ అధ్యక్షుడు దేవేందర్ యాదవ్, నాయకులు ఆదర్శ్ రెడ్డి, సాగర్ తదితరులు పాల్గొన్నారు.

రామచంద్రాపురంలో

రామచంద్రాపురం డివిజన్ పరిధి శ్రీనివాస్‌నగర్ కాలనీలోని శ్రీ పోచమ్మ తల్లి దేవాలయ వార్షికోత్సవానికి ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పుష్ప నగేశ్, మార్కెట్ కమిటీ చైర్మన్ విజయ కుమార్, నాయకులు రాజేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ముదిరాజ్ సంఘం జెండా ఆవిష్కరణ

జోగిపేట(అందోల్): తాలెల్మ గ్రామంలో ఆదివారం జిల్లా ముదిరాజ్ మహాసభ అధ్యక్షుడు పులిమామిడి రాజు జెండావిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముదిరాజులంతా ఐక్యంగా ఉండాలని, తమ హక్కుల సాధనకు పోరాడాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు పి. నారాయణ, అందోల్ నియోజకవర్గం ముదిరాజ్ కన్వీనర్ డిబి. నాగభూషణం, జిల్లా ప్రధాన కార్యదర్శి నగేశ్, జిల్లా ముదిరాజ్ నాయకులు దావల వెంకటేశం ముదిరాజ్, నాయకులు అల్లే గోపాల్, తాలెల్మ ముదిరాజ్ అధ్యక్షుడు బి. సత్యనారాయణ, నాయకులు చంద్ర శేఖర్, సుధాకర్, బి. నారాయణ, నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

లక్ష్మణ్ యాదవ్‌కు ఘన నివాళి


నివాళులు అర్పిస్తున్న నామరవికిరణ్ గుప్త తదితరులు

జహీరాబాద్ టౌన్: లక్ష్మణ్ యాదవ్ వర్ధంతి పురస్కరించుకుని బీఆర్‌ఎస్, పలు సంఘాల నాయకులు ఘనంగా నివాళులు అర్పించారు. మండలంలోని హోతి(బి) గ్రామంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా బీఆర్‌ఎస్ సీనియర్ నాయకులు, మాజీ కౌన్సిలర్ నామరవికిరణ్ గుప్త మాట్లాడుతూ తెలంగాణ కోసం లక్ష్మణ్ చేసిన త్యాగాలను స్మరించుకున్నారు. ఆయన విగ్రహాన్ని ఏర్పాటు చేస్తామని పేర్కొన్నారు. నివాళులు అర్పించిన వారిలో బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు ఎంజీ. రాములు, నాయకులు యాకూబ్, సర్పంచ్ రాజు, కార్మిక నాయకులు కృష్ణయ్య, సంగారెడ్డి, మల్లన్న, బస్వరాజ్, రాజు రమేష్, సామాజికవేత్త పెద్దగొల్ల నారాయణ, రజక సంఘం నాయకులు సందీప్, నరేష్‌రెడ్డి, తెలంగాణ జనసమితి నియోజకవర్గం ఇన్‌చార్జి అశప్ప తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా మల్లికార్జున స్వామి జాతర

జిన్నారం(పటాన్‌చెరు): గడ్డపోతారం గ్రామంలోని గాలిపోచమ్మ, పెద్దమ్మగూడెంలోని మల్లికార్జున స్వామి జాతర ఉత్సవాలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. గుమ్మడిదల మండలంలోని బొంతపల్లిలో మల్లన్న స్వామి ఉత్సవాలను చేపట్టారు. ఈ ఉత్సవాలకు ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. స్వామి, అమ్మవార్ల సన్నిధిలో ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు చేపట్టారు. జెడ్పీవైస్ చైర్మన్ ప్రభాకర్, ఎంపీపీ రవీందర్‌గౌడ్, జెడ్పీటీసీ సభ్యుడు కుమార్‌గౌడ్, కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి కాటా శ్రీనివాస్‌గౌడ్, కాంగ్రెస్ మహిళా జిల్లా అధ్యక్షురాలు కాటా సుధారాణి, సర్పంచ్‌లు ప్రకాశ్‌చారి, నీలం మధు పాల్గొన్నారు.



గాలిపోచమ్మ సన్నిధిలో ఎమ్మెల్యే, స్థానిక నాయకులు